01ATP16F_01ATP16F.qxd 16-05-2026 PM 11:35 Page 1






అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 17 మే 2026 | పేజీలు : 04


# దేశమంతా మోదీ నాయకత్వాన్ని కోరుకుంటోంది

- క్షేత్రస్థాయికి బీజేపిని తీసుకెళ్దాం - మంత్రి సత్యకుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం సిటీ, మే 16 ప్రభాతవార్త**

దేశ మంతా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని కోరుకుంటోందని రాష్ట్ర, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026 శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం నగర సమీపంలోని ఒక ప్రైవేట్ రిసార్ట్‌లో ప్రారంభమైంది. కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశిక్షణ, రాయలసీమ ఇన్‌చార్జ్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధికి ప్రజలంతా ఆకర్షితులవుతున్నారన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు అంకాల్‌రెడ్డి, భరత్, వెంకటేశ్వర్‌రెడ్డి, రత్నమయ్య, ప్రతాప్‌రెడ్డి, ఆంజినేయులు, శ్రీదేవి, లక్ష్మిదేవి, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'రవాణా సంస్థ' మనుగడకు ముప్పువాటిల్లితే సహించం.. 4>>


వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

అనిల్‌కుమార్, V.A.A. దొడ్డేరి పంచాయతీ, రొళ్ల మండలం

మాసన్న, A.H.A. దొడ్డేరి పంచాయతీ, రొళ్ల మండలం

పద్మ, G.M.S.K. దొడ్డేరి పంచాయతీ, రొళ్ల మండలం

వేణుగోపాల్, V.R.O. దొడ్డేరి పంచాయతీ, రొళ్ల మండలం

రమేష్, V.S.A. దొడ్డేరి పంచాయతీ, రొళ్ల మండలం

వరలక్ష్మి, W.E.A. దొడ్డేరి పంచాయతీ, రొళ్ల మండలం

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న వార్త దినపత్రికకు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీనాధ్, పంచాయతీ కార్యదర్శి ఎం.రాయాపురం, రొళ్ల మండలం

రచన, పంచాయతీ కార్యదర్శి కాకి పంచాయతీ, రొళ్ల మండలం

నరేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రత్నగిరి, రొళ్ల మండలం

అజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మళ్లీనమడుగు, రొళ్ల మండలం

సుబ్బరాయుడు, పంచాయతీ కార్యదర్శి బొమ్మగూడనహళ్లి, రొళ్ల మండలం







### అడుగంటుతున్న భూగర్భ జలాలు

# ఎండిపోతున్న ఉద్యాన పంటలు..!

- కూడేరు మండలంలో చీని, దానిమ్మ పంటలకు భారీ నష్టం
- పంటలను కాపాడుకునేందుకు భగీరథ యజ్ఞం చేస్తున్న రైతులు
- మూడు, నాలుగు బోర్లు వేయించినా నీరు పడని దయనీయ స్థితి
- ట్యాంకర్‌కు రూ.1,000 పెట్టి నీరు కొని పంటలను కాపాడుకుంటున్న వైనం
- ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలంటున్న బాధిత రైతులు



ఎండిపోయిన చీని చెట్లు,



చెట్టుపైనే వాడిపోయిన చీనికాయలు

**ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త**

వర్షాభావ పరిస్థితులు, విపరీతమైన ఎండల కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోయి ఉద్యాన పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. చీని, దానిమ్మ తదితర పంటలు ఎండిపోయి పెట్టుబడులతోపాటు దిగుబడులను రైతులు నష్టపోవాల్సి వస్తోంది. తోటల్లోని పదుల సంవత్సరాలుగా నీటిని అందించిన బోర్లు, బావులు ఒట్టిపోవడంతో లక్షలాది రూపాయలు వ్యయం చేసి రెండు, మూడు చొప్పున బోర్లను వేయించినా నీటి జాడే లేకపోవడంతో రైతుల కష్టాలు వర్ణణాతీతంగా మారుతున్నాయి. ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడ చూసినా ఎండిపోయిన తోటలే దర్శనమిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే...

అనంతపురం జిల్లాలోనే అత్యల్ప వర్షపాతం నమోదు అవుతున్న ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలంలోని గొట్కూరు, కమ్మూరు, ఇప్పేరు, కొర్రకోడు, ఉదిరిపికొండ, శివరాంపేట, జల్లిపల్లి, కూడేరు, కరుట్లపల్లి, ఎం.ఎం.హళ్లి, అరవకూరు, కలగళ్ల, పి.నాగిరెడ్డిపల్లి, చోళసముద్రం జయపురం తదితర గ్రామాల్లో చీని, దానిమ్మ, మొక్కజొన్న, అరటి, మొక్కజొన్న లాంటి ఉద్యాన పంటలతోపాటు వాణిజ్య పంటలైన వేరుశెనగ, మిరప, కూరగాయలు వేల ఎకరాల్లో సాగు అవుతున్నాయి. అయితే తోటల్లోని బోర్లలో నీరు అడుగంటి పోతుండటంతో పంటలకు అవసరమైనంతమేర నీరు అందించలేని పరిస్థితులు నెలకొన్నాయి. పదుల సంవత్సరాలుగా కంటికి రెప్పలా కాపాడుకొంటూ వస్తున్న చీని తోటలు నీరులేక కళ్లముందరే ఎండిపోతుండటంతో లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఒక్కో రైతు రెండు మూడు బోర్లు వేయించినా నీటి జాడే లేకుండా పోతోంది. దీంతో ఎలాగైనా పంటలను కాపాడుకోవాలని ట్యాంకర్ నీటిని వెయ్యి రూపాయలకు కొనగోలు చేసి చెట్లకు ఊపిరి పోసేందుకు యత్నిస్తున్నా అది అంత సఫలీకృతం కావడంలేదు. కూడేరు మండలంతో పాటు జిల్లాలోని కోటంక, మర్తాడు, నాగలగూడెం తదితర గ్రామాల్లోనూ ఎక్కడ చూసినా చీని, దానిమ్మ తోటలు ఎండిపోతూ కనిపిస్తున్నాయి. ఎల్‌నిలో ప్రభావంతో వర్షాలు తగ్గుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండటంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.



ఎండిపోతున్న చీని చెట్లను చూపుతున్న రైతు ఆదిశేషయ్య

**మూడు బోర్లు వేయించినా చుక్కనీరు పడలేదు:**

తోటలోని పదుల సంవత్సరాల క్రితం నాటి బోరు ఒట్టిపోయి 10 ఎకరాల్లో చీని తోట ఎండిపోతుండటం చూసి తట్టుకోలేక ఇటీవల మరో 3 బోర్లు వేయించినా చుక్క నీరు పడలేదని దీంతో 3 లక్షల రూపాయలు నష్టపోవాల్సి వచ్చిందని కమ్మూరు గ్రామానికి చెందిన రైతు ఆదిశేషయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు, పంటను ఎలాగైనా కాపాడుకోవాలని ఒక్క ట్యాంకర్ నీటిని 1,000 రూపాయలతో కొనగోలు చేసి రోజుకు 5 ట్యాంకర్ల నీటిని చెట్లకు పెడుతున్నానని వివరించారు. గొట్కూరు గ్రామానికి చెందిన ఎర్రిస్వామి అనే రైతు మాట్లాడుతూ తన 5 ఎకరాల తోటలో 780 వరకు చీని చెట్లు ఉన్నాయని ఉన్న బోరులో నీరు అడుగంటి పోవడంతో కొత్తగా మూడు బోర్లు వేయించినా నీరు పడలేదన్నారు. గత పక్షం రోజుల నుండి ట్యాంకర్లతో నీరు కొని పంటకు పెట్టుకుంటున్నానని తెలిపారు. అదే గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి అనే రైతు మాట్లాడుతూ తాను 5 ఎకరాల్లోని దానిమ్మ చెట్లను కాపాడుకోవడానికి కొత్తగా రెండు బోర్లు వేయించినా ఫలితం లేకపోగా కొత్తగా మరో 3 లక్షల రూపాయలు అప్పు అయిందని వివరించారు.



**రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు పెరిగిపోయే ప్రమాదం:**

భూగర్భ జలాలు అడుగంటిపోయి ఉద్యాన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలు పెరిగిపోయే ప్రమాదం ఉందని సీపీఎం అనుబంధ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.హెచ్.రాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చి రాయలసీమను ఎంతో అధివృద్ధి చేస్తామని చెప్పిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే అనంతపురంలోని మెట్టు గోవిందరెడ్డి పంక్షన్ హాల్ అన్ని కంపెనీలతో మీటింగ్ పెట్టి ఆర్భాటం చేసిందితప్ప నేటికీ క్షేత్రస్థాయిలో చర్యలు లేదన్నారు. కూడేరు మండలం కమ్మూరు, గొట్కూరు గ్రామాల్లో అనేక మంది రైతులు చీని, దానిమ్మ పంటలు పెట్టుకోగా నీరులేక పంటలను కాపాడుకోవడానికి ట్యాంకర్లతో నీటిని కొనగోలు చేసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హంద్రీనీవాను వెడల్పు చేసి లైనింగ్ చేస్తోందని లైనింగ్‌వల్ల భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే పరిస్థితులు ఏర్పడుతాయన్నారు. ప్రభుత్వం భూగర భ జలాల పెంపునకు చర్యలు చేపట్టి బోర్లు ఎండిపోయి నష్టపోతున్న రైతులను ఆదుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువ పొడవునా డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు నిర్మించి ప్రతిపాదిత ఆయకట్టుకు నీటిని అందించాలన్నారు.

### ప్రజల సహకారంతో ప్లాస్లిక్ భూతాన్ని తరిమేసి

# భావితరాలకు ఆరోగ్యాన్నిద్దాం

- పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత
- స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి సవిత



క్లాత్ బ్యాగులను వాడాలని తెలుపుతున్న మంత్రి

**పెనుకొండ మే 16 ప్రభాతవార్త**

మన ఇంటి నుంచి, మన గ్రామం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని ప్రజల సహకారంతో తరిమేద్దామని, కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించు కుందామని, భావితరాలకు ఆస్తులే కాదు ఆరోగ్యాన్ని కూడా అందిద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెత్త మీద పన్ను రద్దు చేసి, అదే చెత్తతో సంపద సృష్టిస్తున్న ఘనత సీఎం చంద్రబాబునాయుడి దన్నారు పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కోసం సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నా రన్నారు. ప్రజల ఆరోగ్యానికి, గ్రామాల్లో పరిశుభ్రతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తూ స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మన ఇళ్లల్లో కి గ్రామాల్లోకి ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు రాకుండా చేయడంలో మహిళలే కీలక మన్నారు. మన భావితరాలకు ఆస్తులతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత పాలకులు చెత్త మీద పన్ను వేసి, ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. ప్రజలంతా ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి షాపు వద్ద మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలిపే ప్లేక్సీలు, స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని, తద్వారా అధిక లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. జంక్ ఫుడ్ కారణంగా క్యాన్సర్ వ్యాపిస్తోందని, తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇటువంటి ఆహార పదార్థాలకు దూరంగా ఉంచాలని మంత్రి సవిత సూచించారు. స్వచ్ఛ పెనుకొండ బాధ్యత పట్టణ ప్రజలందరిదీనని స్పష్టంచేశారు. అనంతరం గాంధీ సర్కిల్ లో మానవ హారంగా ఏర్పడి, ప్రతిజ్ఞ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉంటామని మానవ హారంలో పాల్గొన్నవారితో మంత్రి సవిత ప్రతిజ్ఞ చేయించారు. నా దేశం నా బాధ్యత కింద ప్రతి ఒక్కరూ పొదుపు మంత్రం పాటించాలని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు మాటలను మంత్రి తూచ తప్పకుండా పాటించారు. పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్ లో నిర్వహించిన స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి సవిత తన క్యాంపు కార్యాలయం నుంచి నడుచుకుంటూ వెళ్లి పాల్గొన్నారు. ఎటువంటి వాహన శ్రేణిని వినియోగించకుండా, మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పాల్గొనడంపై సర్వత్రా అభినందనలు వ్యక్తమయ్యాయి. అంతకుముందు పట్టణంలోని షాపులు, తోపుడు బండ్ల వద్దకు గుడ్డతో తయారు చేసిన క్యారీ బ్యాగ్ లను అందజేశారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు కాటన్ వస్త్రాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ , తహసిల్దార్ స్వాతి రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డివారిమంజునాథ్, మెప్మా సి ఓ సాధికా భాను, అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, రూరల్ కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, బోయ శాపురం రాము, సోము, రఘువీర చౌదరి, బిజెపి నాయకులు రామకృష్ణ, జనసేన శ్రీదేవి, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇంధనం పొదుపు దేశాభివృద్ధికి దోహదం

- ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచాలి - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



ఎలక్ట్రిక్ స్కూటీపై కార్యాలయానికి వెళ్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మే 16, ప్రభాతవార్త**

దేశ ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం ఇందనం పొదుపు ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తాను కూడా ఇందన పొదుపులో భాగస్వామి అవుతున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం తన స్వగృహం "బృందావనం" నుంచి వ్యక్తిగత కార్యాలయానికి ఎలక్ట్రిక్ స్కూటీపై ప్రయాణించి సందేశాత్మక చర్య చేపట్టారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఇంధన ధరలు, దిగుమతులపై ఆధారపడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. వీలైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం అలవాటు చేసుకోవాలని కోరారు. చిన్నచిన్న మార్పులే భవిష్యత్‌లో పెద్ద ఫలితాలకు దారి తీస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. "పచ్చదనం పొదుపు ప్రగతి" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు.

# అధికారం సతిది... అజమాయిషీ పతిది

- యార్డు కార్యదర్శిపై చేయి చేసుకున్న చైర్‌పర్సన్ భర్త ?
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు - నాయకుల ప్రమేయంతో రాజీ



వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

**గుంతకల్లు, మే 16 ప్రభాతవార్త**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ భర్త మాతృనాయక్ ప్రవర్తన రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంతకల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్‌టి మహిళలకు కేటాయించింది. దీంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మండల పరిధిలోని కదిరిపల్లి గ్రామానికి చెందిన సుగాలి లక్ష్మీదేవికి అవకాశం కల్పిస్తూ చైర్‌పర్సన్ పదవిని కట్టబెట్టారు. 2025 జూలై 7న ఆమె ప్రమాణ స్వీకారం చేసింది. అప్పటి నుండి ఆమె భర్త మాతృనాయక్ అధికారం భార్యది అయితే అజమాయిషీ తాను చేస్తూ వస్తున్నాడు. చైర్‌పర్సన్‌గా భార్య ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని రోజుల్లోనే ఆమె సీట్లో కూర్చుని పెత్తనం చలాయిస్తున్నాడు. వైకాపా ప్రభుత్వంలో నిర్మించిన వైఎస్ఆర్ రైతు బజార్ కేంద్రానికి ఉన్న వైఎస్ఆర్ పేరు తొలగించి హంగామా సృష్టించాడు. అక్కడితో ఆగకుండా మార్కెయార్డ్ కార్యదర్శితో పాటు, సిబ్బందిపై కుడా దురుసుగా వ్యవహరిస్తూ చెప్పిందే చేయాలంటూ హుకుం జారీ చేస్తాడని పలువురు సిబ్బంది వాపోతున్నారు. ఈ విషయం అప్పట్లో ఎమ్మెల్యేకు తెలియడంతో చివాట్లు పెట్టి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన పాలకమండలి సమావేశంలో నిధుల మంజూరు విషయమై మాతృనాయక్, యార్డు కార్యదర్శి మధ్య మరోసారి వాగ్వివాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. మాటా మాట పెరిగి కార్యదర్శి బాలాజీరావుపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి కూడ చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో విసిగిపోయిన కార్యదర్శి టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అయితే పోలీసులు కేసు నమోదు చేయకుండా రాజకీయ నాయకుల ప్రమేయంతో రాజీ కుదిర్చి పంపినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా మాతృనాయక్ ప్రవర్తన పార్టీకి నష్టం కలిగిస్తుందని పలువురు కిందిస్థాయి నాయకులు ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. అయితే ఎమ్మెల్యే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి మరి.



మార్కెట్ యార్డ్ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మాతృనాయక్ (ఫైల్‌ఫోటో)

02ATP27_02ATP27.qxd 16-05-2026 PM 10:19 Page 1



# పాఠశాల బస్సుల్లో లోపాలుంటే ఉపేక్షించేది లేదు

**నిబంధనలు పాటించని 71 బస్సులకు షోకాజ్ నోటీసులు**

**జిల్లా రవాణా శాఖ అధికారి కరుణసాగర్ రెడ్డి**

హిందూపురం టౌన్ మే 16 ప్రభాతవార్త



పాఠశాల బస్సును తనిఖీ చేస్తున్న ఎం,వి,ఐ

పాఠశాల బస్సులలో లోపాలుంటే ఉపేక్షించబోమని జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి హెచ్చరించారు. రవాణా శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యాప్తంగా పాఠశాల బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పడి 85 విద్యాసంస్థలకు సంబంధించిన 224 బస్సులను తనిఖీచేశారు. ఇందులో బస్సులలోలోపాలు ఉన్నట్లు గుర్తించి 71 బస్సులకు షోకాస్ నోటీసులు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కరణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల బస్సులకు సంబంధించి పర్మిట్, బీమా, డ్రైవింగ్ లైసెన్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్లు, అగ్నిమాపక సిలిండర్లు, ప్రథమ చికిత్స కిట్లు, ఫైర్ డిటెక్షన్ వంటివి తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులు ప్రయాణించే బస్సులలో తప్పనిసరిగా అన్ని ఏర్పాట్లు ఉండాలని డ్రైవర్లు అతివేగంగా డ్రైవింగ్ చేయడం మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి చేయకూడదని నిబంధనలు పాటిస్తూ విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని తెలిపారు.

# ప్రజా సంఘనాయకుడు డాబా రమేష్‌కు పితృ వియోగం

కంబదూరు, మే 16, ప్రభాతవార్త



పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న జడ్పిటీసీ గుద్దెళ్ళ నాగరాజు ,తదితరులు

కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి చెందిన ప్రజా సంఘ నాయకుడు డాబా రమేష్‌కు పితృవియోగం సంభవించింది. ఆయన తండ్రి డాబా పాతన్న అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు.పాతన్న పార్థివ దేహానికి జడ్పిటిసి గుద్దెళ్ళ నాగరాజు తో పాటు , తిమ్మాపురం మాజీ సర్పంచ్ సంధ్య హరనాథ్, మర్రిమాకులపల్లి రామప్ప , ప్రజా సంఘ నాయకుడు గోపాల్ పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు శనివారం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పాతన్న మృతి పట్ల కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

బ్రహ్మసముద్రం మే 16 ప్రభాతవార్త



జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో పి హెచ్ ఎన్ ఆది బయమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది . 2026 సంవత్సరమునకు సంబంధించి సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నివారణ అనే నినాదంతో జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో యోగేష్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆది బయమ్మ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని అధిక జ్వరం అనగా 13 నుండి 14 వరకు తీవ్రమైన కండరాలు ఒళ్ళు నొప్పులు చర్మంపై దద్దుర్లు కడుపునొప్పి ఈ వ్యాధి యొక్క ముఖ్య లక్షణాలని, ఈ వ్యాధి డెంగ్యూ నిర్ధారణ ఎలీసా రక్తపరీక్ష ద్వారా మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్ధారిస్తారని, త్వరితగతిన చికిత్స తీసుకుంటే పూర్తిగా తగ్గుతుందని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ జాన్సన్ మాట్లాడుతూ డెంగ్యూ కి ప్రత్యేక మందులేదని వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు తీసుకోవడమే ముఖ్యమన్నా రు. దోమపై దండయాత్ర మన ఇంటి నుండే ప్రారంభం కావాలని డెంగ్యూ ని తరిమి కొట్టడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నారాయణ,పంచాయతీసెక్రటరీలు అనిల్,రాజేష్,అశోక్, నందిని, ఆశా కార్యకర్తలు రామలక్ష్మి, ,ప్రేమక్క, సునీత, గీత, మహాంతమ్మ, నాగవేణి, మహాలక్ష్మి, లలిత, లక్ష్మి, బ్రహ్మసముద్రం సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

డి.హిరెహాళ్ మే 16 ప్రభాతవార్త



కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఎర్రిస్వామి(50)

కడుపునొప్పి భరించలేక మల్లప్పగారి ఎర్రిస్వామి(50) పురుగులమందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల మేరకు డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామానికి చెందిన మృతుడు గతమూడు సంవత్సరాలుగ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండే వాడని మృతుడి భార్య లక్ష్మి తెలిపినట్లు ఎస్.ఐ. చెప్పారు. మృతుడి భార్య అందించిన వివరాలు ఇలా ఉన్నాయని గత మూడు సంవత్సరాలుగ కడుపునొప్పితో బాధపడుతు ఈనెల14న హనుమాపురం కు వెళ్లే దారిలో ఉన్న పాఠశాల వద్ద మిరపకు ఉపయోగించే పురుగులు మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లిన తన భర్తను గమనించిన బంధువులు చికిత్స కోసం రాయదుర్గం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారన్నారు. రాయదుర్గం ఆసుపత్రిలో చికిత్స అనంతరం అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం బళ్లారి కి తరలించి అనుష్క ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించినట్లు భార్య తెలిపిందని ఎస్ఐ చెప్పారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేడు సేవాగడ్‌కు ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి రవీంధర్ నాయక్

**-సేవాలాల్ జయంతి ఉత్సవాల ప్రచార కమిటీ కన్వీనర్ ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్**

ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జన్మస్థలమైన సేవాగడ్‌కు ఈనెల 17వ తేదీన ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి డి.రవీంధర్‌నాయక్ వస్తున్నారని సేవాలాల్ జయంతి ఉత్సవాల ప్రచార కమిటీ కన్వీనర్, ట్రెడిషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్, మాజీ ఎంపీ స్వామినాయక్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.కె.కమల్ సింగ్ రాథోడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సేవాగడ్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారన్నారు. హాథిరామ్ బావ మఠం ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధిచ గోర్ బోలిని షెడ్యూల్ 8లో చేర్చాలని, సేవాలాల్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలన్న డిమాండ్లపై ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం తీర్మాణాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందించడం జరుగుతుందన్నారు. బంజారా ప్రతినిధులు, మేధావులు, విద్యావంతులు, యువకులు, మహిళలు పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# అక్రమ కొళాయి కనెక్షన్లు తొలగింపు

హిందూపురం మే 16 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని సడ్లపల్లి లో ఇండిపెండెంట్ గా గెలిచి వైసీపీలో చేరి ఆ తర్వాత పార్టీ ఫిరాయించి టిడిపిలో చేరిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తన పలుకుబడి ఉపయోగించి అక్రమ కొళాయి కనెక్షన్ వేయించారు. టీచర్స్ కాలనీలోని తన సమీప బంధువుకు చెందిన ఇంటికి నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ కొళాయి కనెక్షన్ వేయించడం తో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశాలతో ఎ.ఇ. జనార్ధన్ శనివారం సంబంధిత ఇంటికి వెళ్లి అక్రమంగా వేసుకున్న కనెక్షన్ ను తొలగించారు. మరోసారి ఈ విధంగా అక్రమంగా కొళాయి కనెక్షన్లు తీసుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారికి ఎ.ఇ. హెచ్చరించారు. పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అక్రమ కొళాయి కనెక్షన్ల పై చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇలాంటివి ప్రజల దృష్టికి వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# విద్యా బలోపేతంకు అధికారులు అడుగులు

డి.హిరెహాళ్ మే 16 ప్రభాతవార్త



విద్యా బలోపేతంకు అధికారులు సమన్వయ సమావేశం

వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం మంది బడి బయట పిల్లలను చేర్పించి విద్యను బలోపేతం చేసేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి దాస్ నాయక్ మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్, సనోవర్ భాషలతో కలసి సమావేశం నిర్వహించారు. ఈసమావేశం నాలుగు క్లస్టర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, వెలుగు ఏపిఎం, సాంఘిక సంక్షేమ శాఖ విద్యా సహాయకులు, సిఆర్‌పిలతో కలిసి సమన్వయ కమిటీ నిర్వహించి విద్యా బలోపేతంకు సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగ ఎంపీడీవో సమావేశంలో మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందని మనమందరం సంయుక్తంగ డి.హిరెహాళ్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యా బలోపేతముకు బడి పిలుస్తోంది కార్యక్రమాలు ఏర్పాటుచేసి బడి బయటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేందుకు కృషి చేద్దామని ఆయన సూచించారు. సమన్వయ కమిటీబృందం ప్రణాళికలను సిద్ధంచేసుకుని మండల పరిధిలోని గ్రామాలలో నూతనంగా పాఠశాలలకు చేరే విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో అందే సౌకర్యాలు, బోధించే విద్య, ఉపాధ్యాయుల సమర్థత అనుభవం లాంటి విషయాలను తెలిపి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చేల ముందడుగు వేద్దామని ఎంపీడీవో బృందం కు విజ్ఞప్తి చేశారు. మన కమిటీ సభ్యులు సైతం సమన్వయంతో ముందుకుసాగి విద్య బలోపేతంకు చర్యలు చేపట్టి పేద పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు పునాది వేద్దామని ఎంపీడీవో సమావేశంలో సభ్యులకు సూచించారు. గత సంవత్సరం సాధించిన ఉత్తీర్ణతను దృష్టిలో ఉంచుకొని 20252026 విద్యా సంవత్సరంలో ప్రణాళికాబద్ధంగ ప్రావీణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే 10వ తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేయించి ఈ విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఉత్తీర్ణతను సాధించేల ముందుకు సాగుదామని ఎంఈవోలు సమావేశంలో సభ్యులకు తెలిపారు.

# 984 మార్కులు సాధించిన ఇల్లూరు గోపీచంద్ శెట్టి కి ఘన సన్మానం

కనేకల్ మే 16 ప్రభాతవార్త



విద్యార్థిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు నాగప్ప

కనేకల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఇల్లూరు గోపీచంద్ శెట్టి ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో 984 మార్కులు సాధించి కనేకల్ మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచాడు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది గోపీచంద్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు.అనంతరం కనేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపీచంద్ శెట్టితో పాటు అతని తల్లిదండ్రులు హనుమేష్, శ్రీలక్ష్మిలను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యుడు రైస్ మిల్ నాగప్ప ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గోపీచంద్ తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కుమారుడు సెకండ్ ఇయర్ ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# సుగేపల్లిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం, మే 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం మండలంలోని సంతే కొండాపురం గ్రామపంచాయతీ మజరా గ్రామమైన సూగేపల్లి గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత వస్తువులను వాడవలెను. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను అన్ని గ్రామపంచాయతీల యందు నిర్మూలించడం. ఈ కార్యక్రమంలో తడి మరియు పొడి చెత్త ఎలా వేరు చేయాలి అనే విషయం కూడా గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యోగేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి అనిత, మాజీ సర్పంచ్ మల్లెల వనిత, నాయకులు మల్లికార్జున, మంజు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి

**వైసిపి అసెంబ్లీ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి**



ప్రసంగిస్తున్న ఇన్చార్జి దీపిక

హిందూపురం మే 16 ప్రభాతవార్త

ఎన్నికల్లో అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని ఆ పార్టీ శ్రేణులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



హాజరైన పోలింగ్ బూత్ ఏజెంట్లు

హిందూపురం అసెంబ్లీ ఇన్చార్జ్ దీపిక వేణురెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో హిందూపురం మున్సిపాలిటీకి సంబంధించిన 38 వార్డుల బూత్ లెవెల్ ఏజెంట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ ఇన్చార్జులు సైనికుల్లా పని చేయాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడంలో బూత్ ఇన్చార్జ్ కీలకమైన పాత్ర అని, అందరూ కలిసికట్టుగా సమష్టిగా పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబివుల్లా, మాజీ కౌన్సిలర్ శివకుమార్, ఆసిఫ్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాషా, సంయుక్త కార్యదర్శి రహమత్పురం ఫారుక్, పట్టణ యూత్ కమిటీ అధ్యక్షులు మనోజ్ మింటూ, శివ శంకర్ రెడ్డి, అయూబ్, పార్టీ అనుబంధ విభాగ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ ఇన్చార్జిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

**-ఈ నెల 20న ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు**

చిలమత్తూరు, మే 16 ప్రభాతవార్త



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం ప్రవీణ్

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించడంతో పాటు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రంగ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. చిలమత్తూరు మండలంలోని తుమ్మలకుంట, వడ్డిపల్లి, టేకులోడు, నల్లబొమ్మలపల్లి, ఆరుమేకలపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రతలో పనిచేస్తున్న కూలీలకు తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కూడా అందడం లేదన్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాక కూలీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రెండు పూటల మస్టర్ విధానం, సర్వర్ సమస్యల కారణంగా పనులు నమోదు కాక కూలీలకు నష్టం జరుగుతోందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, సుధాకర్, రాజమ్మ, నారాయణప్ప, చౌడప్ప, శ్రీనివాసులు, ఆదిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పాక్షిలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

**-ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం -ఎంపిడిఒ శ్రీనివాస్**

లేపాక్షి, మే 16 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం లేపాక్షి మండల కేంద్రంలో స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ సుస్థిర ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఎంపిడిఒ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్ర సాధనే ధ్యేయంగా స్థానిక అధికారులు, సిబ్బంది నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని సిబ్బంది స్వయంగా తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలంటూ మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మానవహారంలో అధికారులు, సిబ్బంది పాల్గొని, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, కార్యదర్శి నాగరాజు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ రహిత లేపాక్షి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి



స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మే 16 ప్రభాతవార్త:**


జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో శనివారం స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.మే నెల స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాష్ట్ర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పిలుపునిచ్చారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, కార్యాలయాల్లోనూ వాటి వినియోగాన్ని పూర్తిగా నివారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు.ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హానికరమని పేర్కొంటూ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు."మన సంచి మనతో" అనే అలవాటును ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ చెన్నారెడ్డి, ఎస్వో కళాధర్, జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి వీరమ్మ, జిల్లా డిప్యూటీ డెమో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ హెచ్ఈఓ రామలక్ష్మి, సీహెచ్ వన్నప్ప, ఎంపీహెచ్ఈఓ గఫూర్, కార్యాలయ సూపరింటెండెంట్ ఫైరోజ్, నాగభూషణం, ఎం. లక్ష్మీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ, పిల్ల కాలువలు నిర్మించాలి

**-భూగర్భ జలాలు అడుగంటి పోతుంటే లైనింగ్ పనులెందుకు**

**-కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి**

ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త



డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

హంద్రీనీవా ప్రధాన కాలువలో డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలను నిర్మించి ప్రతిపాదిత ఆయకట్టు సాగునీటిని అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధు సూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఉరవకొండ విలేఖరులతో ఫోన్‌లో మాట్లాడారు. డిస్ట్రిబ్యూటరీ, పిల్ల కాలువల వ్యవస్థ లేని కారణంగా రైతులు సాగునీటిని పంట పొలాలకు మళ్లించుకోవడానికి భగీరథ యజ్ఞం చేయాల్సి వస్తోందన్నారు. కాలువ పొడువునా రైతులు సబ్ మెర్సిబుల్ మోటార్లు, పైపుల కోసమే లక్షలాది రూపాయలు వ్యయం చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా వెడల్పు, లైనింగ్‌కు ఖర్చు చేస్తున్న నిధుల్లో కొంత భాగం నిధులను డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు నిర్మించి ఉంటే అనంతపురం జిల్లా కరువును జయించి హంద్రీనీవా సుజల స్రవంతి పథకం లక్ష్యం నెరవేరేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి రాయలసీమలోని అనంతపురం, కర్నూల్, కడప, చిత్తూరు జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి హంద్రీనీవా కాలువలో 90శాతం పనులు పూర్తీ చేయించిన ఫలితంగా నేడు ప్రతి ఏడాది శ్రీశైలం జలాశయం నుండి జిల్లాకు కృష్ణా జలాలు వస్తున్నాయన్నారు. అనంతపురం జిల్లాలో 3.65 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉండగా ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే అత్యధికంగా లక్ష ఎకరాలకు పైగా నీరు అందాల్సి ఉందని అయితే ప్రభుత్వాలు డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువ నిర్మాణంపై దృష్టి సారించకపోవడంతో రైతులకు కష్టాలు, నష్టాలు తప్పడం లేదన్నారు. ఇప్పటికే జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు రీచార్జ్ కాకపోవడంతో ఉద్యాన పంటలు ఎండిపోయి దిగుబడుల మాట అటుంచితే రైతులు లక్షలాది రూపాయల పెట్టుబడులు కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం లైనింగ్ పనులను నిలిపివేయాలని ఆ నిధులతో వెంటనే డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువల నిర్మాణం చేపట్టాని వై.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# సింగల్ యూజ్ ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరిపితే క్రిమినల్ కేసులు

**-అవగాహన ర్యాలీలో డిప్యూటీ ఎంపీడీవోలు ఎం.సతీష్‌కుమార్, షేక్ మహమ్మద్ రఫీ**




అవగాహన ర్యాలీ అనంతరం ప్రతిజ్ఞ నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 16 ప్రభాతవార్త

25 మైక్రాన్లుగల ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరిపితే క్రిమినల్ కేసులు చేయడం జరుగుతుందని డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్, జీఎన్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో, మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ రహిత గ్రామం-ప్లాస్టిక్ నిర్మూలించాలి అన్న నినాదంతో పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో అందరితో ప్రతిజ్ఞ నిర్వహించగా సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల అవశేషాలు నీళ్లు, ఆహారంలో కలిసిపోయి కాన్సర్, హార్మోన్ల సమస్యలు కలుగజేస్తాయన్నారు. ఒక ప్లాస్టిక్ కవర్ కుళ్లిపోవడానికి 400 నుంచి 500 సంవత్సరాలు పడుతుందని ప్లాస్టిక్ భూమిలో కలిస్తే పంటలు పండక, నీరు భూమిలోకి ఇంకిపోక వ్యవసాయానికి ముప్పుగా పరిణమిస్తున్నాయన్నారు. ఆవులు, మేకలు ప్లాస్టిక్ కవర్లు తినడంవల్ల అవి కడుపులో పేరుకుపోయి చనిపోతున్నాయన్నారు. చెత్త చెదారం నుండి ప్లాస్టిక్‌ను వేరు చేయడానికి పంచాయతీలకు లక్షల్లో నష్టం ఏర్పడుతుందని వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ఎం.సతీష్‌కుమార్ ఒక్కసారి వాడే ప్లాస్టిక్-వందేళ్లకు శాపం అంటూ అందరితో ప్రతీజ్ఞ చేయించారు. జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 81 తేదీ 29-11-2022 ప్రకారం భారీ జరిమానా విధించడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, పంచాయతీ జూనియర్ సహాయకులు అబ్దుల్, నరసింహులు, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, పంచాయతీ పారిశుద్ధ్య మేస్త్రీలు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం

బెలుగుప్ప, మే 16 ప్రభాతవార్త



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య శనివారం రోజున వైద్యులు డాక్టర్ ప్రియాంక డాక్టర్ హిమబిందు అధ్యక్షతన వైద్య సిబ్బంది. కలిసి. ఈ కార్యక్రమం నిర్వహించడం. జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం ఏ డిస్. ఈజిప్. దోమ అనే మగ టైగర్ దోమ కాటు వల్ల డెంగ్యూ జ్వరాలు వ్యాపిస్తాయి దోమ పుట్టికూడదు దోమ కుట్టకుడదు. ఏ డిస్. ఈజిప్. అనే మగధొమలు మంచి. నీటిలో పెరిగి వృద్ధి చెందుతాయి ఈ దోమల. మధ్యాహ్న సమయంలో మనుషులను. కుడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే. పాటిస్తూ లార్వా లానే నివారించాలి అని తెలిపారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం రోజు జ్వరాల పై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటరమణ విజయకుమార్ పద్మావతి సరోజ నాగమణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

03ATP16_03ATP16.qxd 16-05-2026 PM 11:34 Page 1



# పెట్రోల్ ధరల పెంపుపై సిపిఎం వినూత్న నిరసన

కదిరి, మే 16 ప్రభాతవార్త

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి ఇందిరాగాంధీ సర్కిల్ వరకు ఆటోకు తాడుకట్టుకుని లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సంరద్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. పెట్రలక్ష, డీజిల్‌పై కేంద్ర ప్రభుత్వం 3 రూపాయలు పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజలపై భారం మోపిందన్నారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం చూపిస్తూ ఆయిల్ సంక్షోభం ఉందని, ధరలు పెంచడంపై సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు బ్రతకడానికి ఇబ్బం దులు పడుతుంటే ఐదురాష్ట్రాల ఎన్నికలు అయిన తర్వాత ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. పెంచిన పెట్రల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని లేని పక్షంలో దశల వారీగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేడపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, బాబ్‌జాన్, సాంబశివ, శంకర్‌రెడ్డి, సుధాకం్‌రెడ్డి, నారాయణ, మహిళా సంఘం నాయకులు శాంతిబాయ్‌లు పాల్గొన్నారు.



పెట్రోల్‌ధరల పెంపుపై ఆటోకు తాడు కట్టుకుని లాగుతూ నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు



సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

**ఎఐటియుసి ఆధ్వర్యంలో..** పెంచిన పెట్రోల్ ధరలు తగ్గించాలని, ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు రూ.3పెంచడంపై ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని వేమారెడ్డి కూడలిలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షులు మధునాయక్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి హసన్‌లు మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల సభల్లో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ. భవిష్యత్తులో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచమని చెబుతూనే ఎన్నికలు పూర్తి అయిన వెంటనే పెట్రోల్ డీజిల్‌పై రూ.3 పెంచారని విమర్శించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో షామీర్‌బాషా, నాగభూషణ, రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు

## - ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ యం.వి. రామ చంద్రారెడ్డి

నీట్ 2026 ప్రశ్న పత్రం లీక్ ఘటన దేశవ్యాప్తంగా ఎంతో ఆందోళన కలిగిస్తోంది. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి, కోచింగ్ తీసుకొని పరీక్షలకు సిద్ధమవుతుంటే కొందరు అక్రమ మార్గాల్లో ప్రశ్నాపత్రాలను లీక్ చేసి విద్యావ్యవస్థ యొక్క విశ్వసనీయతను దెబ్బతీ స్తున్నారు. ఇది కేవలం ఒక పరీక్షకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును నిర్మించే విద్యా ర్థుల ఆశయాలపై జరిగిన దాడిగా చెప్పవచ్చునని ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇకమీదటైనా పరీక్ష విధానంలో పారదర్శకత, భద్రత, డిజిటల్ సెక్యూరిటీ, ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ వంటి అంశాల్లో సమగ్ర మార్పులు తీసుకొని వచ్చి విద్యార్థులకు జరుగు పరీక్షలు అన్నిటిని కట్టుదిట్టంగా నిర్వహించాలని కోరుచున్నారు.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఎపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆర్ఎస్.రెడ్డి

కదిరి, మే 16 ప్రభాతవార్త



గేట్ మీటింగ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించి ఖాళీపోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు రిక్రూట్‌మెంట్ చేపట్టాలని రీజనల్ నాయకులు ఆర్ఎస్.రెడ్డి డిమాండ్ చేశారు. ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆర్టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గేట్ మీటింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా రీజనల్ నాయకులు జి.వైవి.రావులు మాట్లాడుతూ.. ఎలక్ట్రికల్ బస్సులను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, నూతన పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్ డిఏ వెంటనే విడుదల చేయాలని, పాత బకాయిలను వెంటనే చెల్లించి, ప్రతి జిల్లాలో ఉద్యోగుల కోసం ఆసుపత్రిని నిర్మించాలని కోరారు. మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం కల్పించిన ప్రభుత్వానికి అభినందిస్తూ ఈ పథకం అమలులో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దినకర్, అక్బర్ బాషా, పురుషోత్తం, శంకర్‌నాయక్, సుదేంద్రస్వామి, అనిల్‌కుమార్, రమణ, ట్రాఫిక్, గ్యారేజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్ ఫిట్‌నెస్‌పై తనిఖీలు

అనంతపురం న్యూటౌన్, మే 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఈ వేసవి సెలవులలో, జిల్లాలోని అన్ని ప్రైవేటు విద్యా సంస్థల బస్సులను, మోటార్ వాహన చట్టం 1988లో, ఎఐఎస్ 63లో తెలిపిన విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా బస్సులు ఉన్నవి/లేనిదీ శనివారం ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు పర్యవేక్షణలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. జిల్లాలో గల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు 5 బృందాలుగా ఏర్పడి, ఈ తనిఖీలు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 680 ప్రైవేట్ స్కూలు బస్సులు ఉన్నాయి. అందులో ఇప్పటి వరకు 584 బస్సులు తనిఖీ చేయ డం జరిగింది. వీటిలో 254 బస్సులు అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగు ణంగా ఉన్నాయని, మిగిలిన 330 బస్సులలో లోటుపాట్లు గుర్తించి ఆయా స్కూల్ యాజమాన్యాలకు 7 రోజులలో లోపాలు సవరించుకుని మరలా రవాణా అధికారులకు చూపించవలసిందిగా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మే నెల 25 లోపు జిల్లాలో గల అన్ని స్కూలు బస్సులు ఎటిఎస్ సెంటర్ ద్వారా ఫిట్నెస్ సర్టిఫికట్ పొందాలని తెలిపారు. అలాగే ప్రమాద రహిత డ్రైవింగ్ పద్ధతులు, ట్రాఫిక్ నిబంధ నలు, విద్యార్థుల భద్రత పట్ల యాజమాన్యాలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆయా విద్యా సంస్థల యాజ మాన్యా లకు మరియు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు ఉప రవాణా కమి షనర్ తెలియజేశా రు. విద్యార్థుల భద్రత పట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అన్ని విద్యా సంస్థలు ఈ విధి విధానాలను తప్పని సరిగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ కోరారు.





స్కూల్ బస్ ఫిట్‌నెస్‌ను చెక్ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

# ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం

## - మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్



గ్రామస్తులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

శింగనమల, మే 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో ఏర్పడిన నీటి ఎద్దడి పరిస్థితులపై శనివారం మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయ కర్త డా.సాకే శైలజానాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటలు దాటవేస్తున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న నీటి సమస్యను తక్షణం పరిష్కరించాలని లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన గ్రామస్తులకు తెలిపారు. రానున్న వారం రోజుల్లో నీటి సమస్య పరిష్కారం కోసం నియోజకవర్గ కేంద్రంలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేయనున్నట్లు ఆ యన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు నార్పల సత్య నారాయణరెడ్డి, తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఆల మూరు పరందామరెడ్డి, ఎల్లారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, కంచి రెడ్డి భాస్కర్‌రెడ్డి, చాగంటి గురుమూర్తిరెడ్డి, ఎన్‌వి.నారాయణ, శెట్టిపల్లి నరసింహారెడ్డి, బండి శ్రీనివాసులు, రామకృష్ణరెడ్డి, దాసరి వెంకటరమణ, ధనుంజయ, భాస్క ర్‌రెడ్డి, అబ్దుల్లా, లోలూరు నల్లపరెడ్డి, మదిరేపల్లి మధు, వీరాంజి నేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక,పబ్లిక్ కల్వర్టును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి.



డి పి ఓ,జడ్పీ సీఈఓ ల కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్.



పబ్లిక్ కల్వర్టును ధ్వంసం చేసిన దృశ్యం.

రాచనపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్.

అనంతపురం రూరల్, మే 16 ప్రభాతవార్త : అనంతరూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు సంబంధించిన స్మశాన వాటిక, పబ్లిక్ కల్వర్టు ను ఆక్రమించుకున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ కోరుతూ జడ్పీ సీఈఓ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిండికేట్ నగర్ ప్రజలకు చెందిన స్మశాన వాటిక స్థలం మాది అని కొంతమంది వచ్చి స్మశాన వాటికకు ఏర్పాటు చేసిన కంచెను తీసివేసి ముందుకు జరపడం జరిగిందని, అంతే కాకుండా వారు స్మశాన వాటికలోనికి మురుగునీటిని వదలడం జరుగుతోందని కావున వీలైనంత తొందరగా అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని, అదే విధంగా పబ్లిక్ కల్వర్టును తొలగించి ఆ ప్రదేశాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అయన అధికారులను కోరారు.

# పరిశుభ్రతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించటమే లక్ష్యం

## - ఎంపీడీఓ తేజోష్ణ - ప్లాస్టిక్ నిషేదం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన

పామిడి, మే 16 ప్రభాతవార్త



వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం.



పరిసరాల పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ తేజోష్ణ.

పరిశుభ్రతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించటమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకెళ్తున్నాయని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. స్వచ్ఛ అంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో బాగ ంగా శనివారం జాతీయ రహదారికి ఇరువైపులా వ్యర్థాలను తొలగించి పామిడమ్మ దేవాలయం వద్ద ప్లాస్టిక్ నిషేదం, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ (గ్రీన్ ఎంటర్‌ప్రైన్యూర్స్ ఆఫ్ ఆంధ్ర)పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ తేజో ష్ణ మాట్లాడుతూ ప్రజారోగ్యం మనందరి బాధ్యత అన్నారు. ప్లాస్టిక్ వాడకం కారణంగా పర్యావరణం కలుషితమై అనేక ఇబ్బందులు తలెత్తుతా యని అందువల్ల ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా బాధ్యతా యుతంగా వ్యవహరిం చాలని సూచి ంచారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవం తమైన జీవితాలను గడపవచ్చని తెలిపారు. పరిశుభ్రత ప్రజారోగాల పరిరక్షణ కు ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాయని తెలియజేశారు. ఇంటి వద్దనే తడి చెత్త పొడిచెత్తను వేరు చేసి అందించటం ద్వార కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పొడిచెత్తను స్వచ్ఛరథ ంకు అందించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం నిత్యవసర వస్తువులను పొందాలని సూచించారు. స్వచ్ఛ గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామం గ్రీన్ ఆంధ్ర లక్ష్యసాధనలో ప్రతిఒక్కరూ బాగస్వా ములు కావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్స్ ఖాజామొయినుద్దీన్, రవి, మేజర్ పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

## - సైబర్ మోసాలు, గంజాయి అనర్థాలు, మహిళా రక్షణ చట్టాలు, తదితర అంశాలపై అవగాహన

అనంతపురం, మే 16 ప్రభాతవార్త బ్యూరో





అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు సైబర్ మోసాలు, గంజా యి అనర్థాలు, మహిళా రక్షణ చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల భద్రతలో భాగంగా శక్తి యాప్, స్త్రీరక్ష పోర్టలు సేవలు మరి యు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కట్టడి వంటి విషయాలపై వివరణాత్మకంగా చర్చించారు. ప్రజలు అపరిచితులపై అప్రవ ఎత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే యువ త అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100/112 లేదా సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ప్రత్యేక పుష్పాలంకరణలో బుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, మే 16 ప్రభాతవార్త



బుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి శనివారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వైశాఖమాస అమావాస్యను పురస్కరించుకుని ఉదయం అర్చకులు ఎం.యోగాన ందకుమార్‌శర్మ, రామకృష్ణశర్మలు బుగ్గరామలిం గేశ్వరునికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు వెండిముఖ కవచంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజే శ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమలలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

శింగనమల, మే 16 ప్రభాతవార్త

తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం శింగనమల మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తరిమెల వైద్యాధికారితో కలిసి వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాధిని కలిగించే టైగర్ దోమ శుభ్రమైన నీటిలో పెరుగుతుందని, పగటిపూట కుడుతుందని, ఈ దోమ కాటుద్వారా కలిగే తీవ్రమైన జ్వరం 105.ఎఫ్ వరకు వచ్చే ప్రమాదం ఉందని, తలనొప్పి, తలవెనుక నొప్పి, కండరాలు, కీళ్లనొప్పి, ఒళ్లంతా దద్దుర్లు వస్తాయని, వాంతులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. దోమల ఉత్పత్తిని నిరోధించేందుకు పాత టైర్లె, కొబ్బరి చిప్పలు, కూలర్లు తదితర వాటిల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. దోమ తెరల వాడకం, కిటికీలకు మెస్ వేసుకోవడం తదితర అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సంవత్సరం నినాదం అయిన సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ గురించి తెలియజెప్పారు. అదే విధంగా స్వర్ణా ంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ వేయరాదని ఆయన తెలిపారు. అనంతరం స్వచ్ఛాంధ్ర-ప్రతిజ్ఞ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్, ఎంపిహెచ్ఈఓ చంద్రశేఖ ర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రమణయ్య, ఏఎన్ఎం తస్లీమ్, ఆశావర్కర్లు, డిప్యూటీ ఎంపిడిఓ అక్బర్, పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తరిమెల వైద్యాధికారి డా.శంకర్‌నాయక్

# రంగనాథునికి ఆకుపూజలు

తాడిపత్రిఅర్బన్, మే 16 ప్రభాతవార్త



రంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి శనివారం ఆకుపూజలు నిర్వహించారు. వైశాఖమాసం అమావాస్యను పురస్కరించుకుని ఉదయం అర్చకులు వెంకట్రావు, కిరణ్‌స్వామిలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన ఆంజనేయ స్వామి, షిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

# రైతుల పంటరుణాలకు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలి

## - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్

అనంతపురం, మే 16 ప్రభాతవార్త బ్యూరో

రైతుల పంటరుణాలకు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా లీడ్ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ హేమలతకి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో పంట రుణాలను వడ్డీ అసలు కట్టించుకుని రెన్యువల్ చేయాలని బ్యాంక్ అధికారులు చెప్పడంతో అనేకమంది రైతులు బయట వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తే వారు రోజువారి వడ్డీతో డబ్బులు తీసుకుని బ్యాంకులో రెన్యువల్ చేస్తున్నారని మరి కొంతమంది రైతులు వడ్డీలు కట్టలేక రెన్యువల్ కూడా చేయలేదని గత సంవత్సరము పంటలు సరిగా పండక పోవడం వల్ల మరోవైపు పండిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు రాక రైతాంగం మొత్తం నష్టపోవడం జరిగిందన్నారు. దీనివల్ల రైతుల దగ్గర డబ్బులు లేక ఇబ్బందులకు గురి కావడం అదేవిధంగా చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక అదేవిధంగా ఈ సంవత్సరం పెట్టుబడులకు డబ్బులు లేక ఇబ్బందులు పడు తుంటే మరో పక్క బ్యాంకు వారు అసలు వడ్డీ మొత్తం కట్టాలని చెప్పడ ంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున రైతుల దీన పరిస్థితిని అదేవిధంగా కరువు జిల్లాని దృష్టిలో పెట్టుకొని రైతుల నుండి వడ్డీ మాత్రమే కట్టించుకుని స్కేలాఫ్ ఫైనాన్స్ ప్రకారము పెంచి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రామకృష్ణ, నారాయణస్వామి జిల్లా నాయకులు ఎం రమేష్, రాప్తాడు నియోజకవర్గ రైతు సంఘం నాయకులు జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# రాప్తాడును ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీగా మారుద్దాం





స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, మే 16 ప్రభాతవార్త

రాప్తాడు గ్రామ పంచాయతీని సంపూర్ణ ప్లాస్టిక్ రహిత పంచాయతీగా మార్చడమే లక్ష్యంగా శనివారం మండల కేంద్రంలో "స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన ర్యాలీ, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ రథం వాహనం ద్వారా గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిప్యూటీ ఎంపీడీఓ విచ్చేశారు. వారు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ..పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే సింగిల్ యూజ్ (ఏకకాల వినియోగ) ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వాడకాన్ని పూర్తిగా మానేయాలని పిలుపునిచ్చారు. వాటి స్థానంలో ప్రతి ఒక్కరూ కాటన్, జనపనార సంచులు మరియు స్టీల్, రాగి బాటిళ్లను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్న గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శమంతక మణి గారు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొని ప్లాస్టిక్ రహిత రాప్తాడు నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ రూపొందించిన బ్యానర్ ఆవిష్కరించారు.

# వైసిపి స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా రవి

యల్లనూరు, మే 16 ప్రభాతవార్త

యల్లనూరు మండలం 85 నిట్టూరు గ్రామానికి చెందిన వనం రవినీ వైసిపి స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వనం రవి వైసిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజానాథ్, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రవి మాట్లాడుతూ వైసిపి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# లలితానగర్, గాయిత్రీ నగర్ లలో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

అనంతపురం రూరల్ మే 16 ప్రభాతవార్త


23నెలల్లో అర్బన్ నియోజకవర్గంలో కేవలం మౌళిక వసతుల కల్పనకే రూ.180ఖర్చు చేశామని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన మొత్తంలో ఇంత ఖర్చు చేయలేదన్నారు.నారాయణపురం పంచాయతీ పరిధిలోని లలితానగర్, గాయిత్రీ నగర్ లో ఆయన శనివారం సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు వేయడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. 15ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించారని.. ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఇక్కడ కాలనీలు ఏర్పడి 15ఏళ్లు గడుస్తున్నా.. కనీస మౌళిక వసతలు కల్పించలేదన్నారు. ఈ విషయం నా దృష్టకి వచ్చిన వెంటనే రూ.2 కోట్లతో రోడ్లు వేయించామని.. ఇంకా రూ.3కోట్ల పనులు చేపట్టా మన్నారు. ఒక్క నారాయణపురంలోనే రూ.16కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇంకా 8కోట్లతో డ్రైనేజీలు నిర్మించాలని.. జిల్లా కలెక్టర్ కు నిధుల కోసం విజ్ఞప్తి చేశామని.. త్వరలోనే అవి మంజూరవుతాయన్నారు. గత ప్రభుత్వం 10లక్షల కోట్లు అప్పులు పెట్టడం వలన నిధుల సమస్య ఉందని.. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాస్తున్నారన్నారు. నారాయణపురం పంచాయతీకి ఇప్పటి వరకు మున్సిపల్ నీరు అందలేదని.. ఇటీవల 16ఎం. ఎల్.డి వాటర్,ప్లాంట్,ప్రారంభి ంచామని.. దీని ద్వారా పంచా యతీకి తాగు నీరు అందిస్తా న్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లలో చేయ లేని అభివృద్ధిని ఈ నెల 23నెలల్లోనే చేసి చూపిస్తున్న ట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సురేష్, డిప్యూ టీ ఎంపిడివో శ్రీధర్ రావు, పంచాయతీరాజ్ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న దృశ్యం

# అమ్మాయి కనపడలేదు

రాప్తాడు, మే 16 ప్రభాతవార్త



సానే దివ్యశ్రీ (19)

అనంతపురము రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామముకు చెందిన సాంబశివయ్య కుమార్తె సానే దివ్యశ్రీ (19) అనే అమ్మాయి అంతపురము రూరల్ మండలము, ఇటుకలపల్లి గ్రామములో వున్న అనంత లక్ష్మి ఇంజ నీరింగ్ కాలేజ్‌లో సిఎస్ఈ (ఎఐఎం ఎల్) బ్రాంచ్‌లో మొదటి సంవత్స రము చదువుతున్నది. ఈ అమ్మాయి నిన్నటి దినం అనగా 15.05.2026వ తేదీ ఉదయము సుమారు 9.30 గంటలకు కాలేజ్‌కు అని చెప్పి ఇంటి నుండి బయలుదేరి తిరిగి ఇంటికి వెళ్లలేదు. ఈ అమ్మాయి ఆచూకీ తెలిసిన వెంటనే ఈ క్రింద కనపరిచిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయవలసినదిగా కొరడమైనది. అమ్మాయి తండ్రి ఫోన్ నెంబర్ : 9989851996 సిఐ ఇటుక లపల్లి-9490106738, ఎస్ఐ ఇటుకలపల్లి సర్కిల్-94407 96807కి సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

# చిన్నారుల మధ్య ఎమ్మెల్యే జె.సి జన్మదిన వేడుకలు

తాడిపత్రిఅర్బన్, మే 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో శనివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను వార్డు బూత్ ఇన్‌చార్జ్ యూనిస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిస్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు బూత్ ఇన్‌చార్జ్ యూనిస్, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, బిసి సెల్ నాయకులు బుజ్జి, బూత్ ఇన్‌చార్జ్ (బిఎల్ఏ) రామకృష్ణ, బూత్ ఇన్‌చార్జ్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిభిరాలకు క్రీడా సామాగ్రి అందజేత

అనంతపురం సిటీ, మే 16 ప్రభాతవార్త



: క్రీడా సామాగ్రిని అందిస్తున్న డిఎస్‌డిఓ మంజుళ

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిభిరాలకు అవసరమైన సామాగ్రిని డిఎస్‌డిఓ మంజుళ శనివారం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 69 కేంద్రాలలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిభిరాలను నిర్వహిస్తున్నారు. ఆయా కేంద్రాలలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు అవసరమైన క్రీడా సామాగ్రితోపాటు క్రీడా కారులకు చిక్కీలను శాప్ ఆధ్వర్యంలో కోచ్‌లకు అందించారు. క్రీడా కారులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మరింతగా రాణించేలా కోచ్‌లు చొరవ తీసుకోవాలని డిఎస్‌డిఓ మంజుళ ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.

# మేడిమాకులపల్లిలో గ్రామసభ

పెద్దవడుగూరు, మే 16 ప్రభాతవార్త

మండలంలోని మేడిమాకులపల్లి గ్రామంలో శనివారం ఎస్ఐ ఆంజనేయులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ, భద్రతపై వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా గంజాయి, మద్యం, మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాలకు సంబం ధించి సమాచారం అందించాలని తెలియచేశారు. ప్రభుత్వం రూపొందించిన స్త్రీ శక్తి యాప్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా నేరాలపై ఎస్ఐ గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

04ATP16_04ATP16.qxd 16-05-2026 PM 11:33 Page 1



# ప్లాస్టిక్ రహిత సమాజమే... ప్రజల ఆరోగ్యానికి మార్గం...!

## - వ్యాపారులు, హోటళ్లు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలి
## - మంత్రి సత్యకుమార్ యాదవ్. - హాజరైన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ధర్మవరం, మే 16, ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని కాలేజ్ సర్కిల్ వద్ద శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అవగాహన కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారితో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు పాల్గొని ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ మరియు ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అవగాహన ఫ్లెక్సీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్లాస్టిక్ వద్దంటే – నో చెప్పండి, ప్రకృతిని కాపాడండి అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారి స్వచ్ఛత ఆశయాలను సాకారం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశవ్యాప్తంగా ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణలో చారిత్రాత్మక మార్పుకు నాంది పలికిందన్నారు. దేశవ్యాప్తంగా 12 కోట్లకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధం మెరుగై, నీటి ద్వారా మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి నెల రెండవ మరియు మూడవ శనివారాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను ఉద్యమంలా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రత అనేది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి జీవన విధానంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా మంత్రి గారు స్వయంగా ధర్మవరం పట్టణంలోని పలు దుకాణాలు, వీధి వ్యాపారులు, బండి దుకాణాల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ కవర్లను వాడకుండా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా రోడ్డు పక్కన పూలు అమ్ముకునే ఒక మహిళా వ్యాపారస్తురాలు ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిరాకరించి పర్యావరణ హిత విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలుసుకుని మంత్రి గారు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఆమె సేవాభావాన్ని గుర్తిస్తూ అక్కడికక్కడే శాలువాతో ఘనంగా సన్మానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు మరియు గాలి తీవ్రంగా కలుషితమవుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణంగా మనం ఉపయోగించే ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో పూర్తిగా కలవడానికి 16 నుంచి 20 సంవత్సరాలు పడుతుందని, ప్లాస్టిక్ బాటిల్స్ కరగడానికి 50 నుంచి 60 సంవత్సరాలు పట్టే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం కారణంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు భయంకరంగా పెరుగుతున్నాయని హెచ్చరించారు.



ప్లాస్టిక్ నిషేదం గురించి వ్యాపారస్తులతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 15.60 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, అందులో 8.75 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏటా 75 వేలకుపైగా కొత్త కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. "మన పిల్లల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పాల్సిన సమయం వచ్చింది" అని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అలాగే వదిలేయకుండా, వేస్ట్ టు వెల్త్ విధానంలో సంపదగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వినియోగాన్ని నేరంగా పరిగణించేలా చట్టపరమైన చర్యలు కూడా తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. అయితే చట్టాల కంటే ముందుగా ప్రజల్లో స్వచ్ఛంద మార్పు రావాలని, ముఖ్యంగా వ్యాపారులు, హోటళ్లు, స్ట్రీట్ వెండర్లు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. మీడియా ప్రతినిధులు కూడా ప్రజల్లో నిరంతరం అవగాహన కల్పిస్తూ పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. పరిశుభ్రమైన సమాజం ద్వారానే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా ధర్మవరాన్ని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం అని మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి..!! - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, మే 16 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. దీర్ఘకాల సమస్యలకు సమయం తీసుకున్నా, మిగతా సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలన్నారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ :** ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 76 మంది లబ్ధిదారులకు గాను 30 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు తలారి మస్తానప్ప, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్, న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హేమాద్రి, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, ఫజులు, ఫ్రూట్ మస్తాన్, ఆటో ఖాజా, శంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# 'రవాణా సంస్థ' మనుగడకు ముప్పువాటిల్లితే సహించం

## - ప్రవేటీకరణ ప్రక్రియను ఉపసహరించుకోవాలి - శాంతియుత ఆందోళన ఆరంభం మాత్రమే
## - ప్రభుత్వానికి ఏపి పిటిడి ఎంప్లాయిూస్ యూనియన్ హెచ్చరిక

అనంతపురం మే 16 ప్రభాతవార్త

ప్రభుత్వ రవాణా సంస్థ (ఆర్టీసి) మనుగడకు ముప్పువాటిల్లే చర్యలు చేపడితే సహించేదిలేదని, ప్రవేటీకరణ ప్రక్రియను తక్షణం ఉపసంహరించుకోవాలని ప్రస్తుతం శాంతియుతంగా ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ విధులు నిర్వర్తిస్తున్నామని ప్రభుత్వానికి ఏపి పిటిడి ఎంప్లాయిూస్ యూనియన్ హెచ్చరించింది. ప్రభుత్వ ఆర్టీసిని ప్రవేటీకరణ నుంచి పరిరక్షించుకుని ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహణ వుండాలంటూ యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శనివారం ఎర్రబ్యాడ్జీలతో నిరసన చేపట్టి విధులు నిర్వర్తిస్తూ, జిల్లాలోని డిపోల వద్ద గేట్‌మీటింగ్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక డిపో ఎదుట చేపట్టిన ధర్నాలో డిపో అధ్యక్షులు ఎస్.హెచ్.ఆర్.ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా జోనల్ అధ్యక్షులు ఆర్.విశ్వనాథ్‌రెడ్డి, జిల్లా అధయక్ష, కార్యదర్శులు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, కె.కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుందరరాజు, ప్రచార కార్యదర్శి కె.కల్లప్ప, డిపో కార్యదర్శి బి.సోమశేఖర్‌రెడ్డి జిల్లా వైఎస్ చైర్మన్ సి.గోపాల్ గ్యారేజ్ కార్యదర్శి ఎం.ముత్యాలన్న తదితరులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శని, ఆదివారాలు ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ప్రజా రవాణా సంస్థ (ఆర్టీసి)ను పరిరక్షించుకోవడానికి ఉద్యమం తప్పా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసంకాదని, ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ ఆధీనంలో నిర్వహణ వుండాలని, రూ.కోట్ల విలువైన ఆస్తులను ప్రవేటు ఆపరేటర్లకు కట్టబెట్టే యోచనను విరమించుకోవాలని, విద్యుత్ బస్సు ఆపరేటర్ల కోసం డిపోలను ఖాళీ చేయించే విధానానికి స్వస్తి చెప్పాలని, ఇప్పటికే విద్యాధరపురం, గుంటూరు–2, నెల్లూరు–2, డిపోలను ఖాళీ చెయించారని, మంగళం డిపోను ఖాళీ చేయించే ప్రయత్నాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీ–శక్తి పథకం విజయవంతం కావాలంటే ప్రభుత్వమే సొంతంగా 3వేల కొత్త బస్సులు ఏర్పాటు చేసి తిప్పితే సాధ్యమౌతుందని, ఆర్టీసిలో ఖాళీలను భర్తీ చేయాలని, ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసి నిర్వహణలోనే కొనసాగించాలని, విద్యుత్ బస్సుల పేరుతో ప్రవేటీకరణ చేయాలంటే సహించమన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో ఆర్టీసి 2029 నాటికి విద్యుత్ బస్సుల పేరుతో ప్రవేటు వ్యక్తులకు అప్పజెప్పే కుట్ర సాగుతోందని ఈ మేరకు జిఓ.నెం.88ని విడుదల చేసారని తక్షణం రద్దు చేయాలన్నారు. సర్కులర్ నెం.01/ 2019ని అన్ని డిపో/యూనిట్లలో తప్పనిసరిగా అమలు చేయాలని, ఈపిఎస్ నుంచి సిపిఎస్ పెట్టుకున్న ఉద్యోగుల పిఎఫ్ అకౌంట్లలో వున్న డబ్బులను వెంటనే చెల్లించాలని, ఈహెచ్ఎస్ ద్వారా సరైన వైద్య సౌకర్యాలు అందనందున పాత రిఫరల్ విధానంలోనే వైద్య సేవలు అందించాలన్నారు. కాలం చెల్లిన బస్సులతో గ్యారేజ్ ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం, మారుతున్న సాంకేతికకు అనుగుణం నాణ్యమైన పరికరాలకు అందజేసి శిక్షణ ఇవ్వాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నిధిపోర్టల్ ద్వారా జీతాలు చెల్లించి భద్రత కల్పించాలని, సిబ్బందిపై దాడులను అరికట్టేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఆర్ బిఎస్ బకాయిలను తక్షణం పూర్తిస్థాయిలో చెల్లించాలని, టిమ్ డ్యామేజీలపై చేస్తున్న రికవరీలను వెంటనే నిలుపుదల చేయాలని, పెండింగ్‌లో వున్న నైట్‌హాల్ట్ అరియర్స్ ఇవ్వాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ఆర్టీసి ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, కడప తరహాలో విశాఖలో 25పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, కాలం చెల్లిన పాత టిమ్ మిషన్లను తొలగించి కొత్తవాటిని అందించాలన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ప్రజా రవాణసంస్థ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళనలను భవిష్యత్‌లో ప్రజల సహకారంతో తీవ్రతరం చేసి ప్రవేటీకరణను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.



డిపో ఎదుట నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న ఎంప్లాయిూస్ యూనియన్ నాయకులు

# మహానాడు ను విజయవంతం చేద్దాం

## - పార్టీ నాయకులకు ఎమ్మెల్యే కాలవ పిలుపు

రాయదుర్గం మే 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మహానాడు విజయవంతానికి పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ నాయకులకు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూతు కమిటీలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మహానాడులో ప్రతి అంశాన్ని గ్రేడింగ్ చేస్తారని, అందులో మనం వెనకపడకుండా అన్నింటిలో ముందుండాలని సూచించారు. పార్టీలో అప్పుడప్పుడు వచ్చే చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా మార్చుకొని పార్టీ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరించకూడదన్నారు. వ్యక్తిగత విభేదాల కంటే పార్టీ బలోపేతమే ముఖ్యమని, ప్రతి కార్యకర్త పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. గత రెండేళ్లుగా రాయదుర్గం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి, పడుతున్న శ్రమ, కష్ట నష్టాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం సాధించిన ఫలితాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. నిత్యం ప్రజలతో ఉన్నప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. ఎవరికి వారు విశాల దృక్పథంతో ఆలోచిస్తే చిన్నచిన్న సమస్యలు కనిపించవన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ సంసిద్ధం అవుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అటు మున్సిపల్ ఎన్నికలతో పాటు ఎంపిటీసీ, జడ్పిటిసి, గ్రామ పంచాయతీల్లో విజయ భేరి మోగించేలా చక్కటి ప్రణాళికతో పని చేయాలన్నారు. మన ప్రాంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, అభిమానంతోనే రాయదుర్గం నియోజకవర్గానికి ఎక్కువగా నిధులు లభిస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు వల్ల మన నియోజకవర్గానికి జరుగుతున్న మేలును ప్రతి ఇంట్లో బలంగా వినిపించాలన్నారు. ప్రభుత్వం చేసిన మేలు ప్రజల్లో చెప్పుకోలేక పోయినందునే 2019 ఎన్నికల్లో ఓడిపోయామన్నారు.. కూటమి పాలనలో రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని వివరించారు. ఆ దేవదేవుడి అనుగ్రహం, ప్రజల ఆశీస్సులు ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. మనం ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మహానాడు సభను ఘన విజయవంతం చేయడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు వన్నారెడ్డి కురుబ మల్లెన్న, కాదలూరు మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లీ రాజు, పోరాళ్ల పురుషోత్తం, మాజీ వైస్ చైర్మన్లు కడ్డిపూడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం - ర్యాలీలో కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 16 ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ప్లాస్టిక్ కవర్లను నిషేదించి పర్యావరణాన్ని కాపాడుదామని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నివారించి పర్యావరణాన్ని కాపాడుతామని, పర్యవరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వస్తువులు, వాడకాన్ని ప్రతి ఒక్కరు నిషేదించాలన్నారు. పేపర్ సంచులను వాడి పర్యవరణాన్ని కాపాడాలని వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకంపై నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సందీప్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛాంధ్ర రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

# సికేపల్లిలో ఫ్రెండ్లీ పోలీసింగ్ క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభ

## - యువత చెడు మార్గాల వీడి సన్మార్గంలో సన్మార్గంలో పయనిస్తే విజయం సాధిస్తారు - శాంతి భద్రతను పరిరక్షణలో యువత పోలీసులకు సహకరించాలి - జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్







: ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమంలోని దృశ్యాలు

చెన్నేకొత్తపల్లి, మే 16 ప్రభాతవార్త

యువత మేలుకో సమయం విలువ తెలుసుకో చెడు మార్గాలను వీడి సన్మార్గంలో పయనిస్తే ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లి విజయం సాధించాలని జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "స్ఫూర్తి " పేరుతో యువతలో చైతన్యం నింపేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్పీ ప్రారంభించారు. ఇందులో సికె పల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల నుండి 54 టీములు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన మొదటి బహుమతి రూ 40 వేలు, రెండో బహుమతి 30, వేలు, తృతీయ బహుమతి 20, వేలు, కన్సోలేషన్ బహుమతి 10, వేలు అందజేయనున్నారు ఈ సందర్భంగా ఎస్పీ యువతలో చైతన్యం నింపే ప్రసంగం చేశారు. చెడు మార్గాలను వీడి సన్మార్గంలో పయనిస్తే విజయం సాధిస్తామన్నారు. కులాలు మతాలు రాజకీయాల పేరుతో యువత వేరు కావద్దు, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలియజేశారు. ప్రపంచంలోనే అన్ని దేశాల కంటే యువత ఎక్కువగా మన దేశంలోనే ఉన్నారని, యువత గంజాయి, మద్యంకు బానిసలవడంతోపాటు నేరాలలో పాల్గొని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అటువంటి వాటికి స్వస్తి ఫలకాలన్నారు. మహిళల బాలికల జోలికి వెళ్లి పోక్సో కేసులలో చిక్కుకుంటున్నారని తెలియజేశారు. వాహనాల్లో వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ సీట్ బెల్టు హెల్మెట్ ధరించాలని సూచించారు. కుల మత రాజకీయాలకు అతీతంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పోలీసులు చెడు చేసిన వారి పట్ల మాత్రమే కఠినంగా ఉంటారని మంచిగా ఉన్న వారితో స్నేహపూర్వకంగా ఉంటారని స్పష్టం చేశారు. సమయం ఎంతో విలువైనదని వృధా చేసుకోకుండా ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలన్నారు. సమిష్టి క్రీడలతో ఏదైనా సాధించవచ్చు అన్నారు. చదువుతోపాటు యువతకు క్రీడలు కూడా ముఖ్యమేనని తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో యువత పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. యువతలో చైతన్యం నింపి సన్మార్గంలో పయనించేలా చేసేందుకు రామగిరి సర్కిల్ లో ఉన్న మండలాల క్రీడాకారులకు ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శాంతి భద్రతల తోడ్పాటుకు యువత సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని రామగిరి సర్కిల్లోని సిఐ మహమ్మద్ అలీ, ఎస్సైలు సత్యనారాయణ, మహమ్మద్ రిజ్వాన్, ప్రదీప్ సహకారం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించను

## - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మే 16 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించినా తాను సహించనని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, ప్రజలు వచ్చి పలు సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని, అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించ రాదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం మా ప్రధాన బాధ్యత అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ఈవో గదికి తాళం..అధికారుల తాళం..!


## : పేరుకే మండల కేంద్రం..పంచాయతీ కార్యదర్శి కరవు - ఆరు నెలలుగా రికార్డులు లేని అ(వ్య)వస్థ



ఈవో గదికి తాళం వేసిన దృశ్యం



ఏప్రిల్ 17న అనధికారికంగా తాళం తీసిన ఈవో గది



మే 16న అధికారికంగా తెరచుకున్న ఈవో గది తలుపులు



పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్న ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు

యాడికి(తాడిపత్రి), మే 16, ప్రభాతవార్త :

గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో జవాబుదారీగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యదర్శులను నియమించింది. కానీ మండలంలో మేజరు పంచాయతీ అయిన యాడికి పంచాయతీకి కార్యదర్శి లేక జనం అవస్థలు పడాల్సి వస్తోంది. అసలే వీధికో నాయకుడు తయారై పంచాయతీ నిధులను ఇష్టారీతిలో వాడేస్తున్నా అడిగే అధికారే లేకుండా పోయారు. ఇన్‌ఛార్జి ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న లక్ష్మేంద్ర గత ఏడాది నవంబరులో అనధికారిక సెలవుల్లో వెళ్లిపోయాడు. ఆయన వెళ్లిపోతూ పంచాయతీ రికార్డులను ఎవరికీ అప్పగించకుండా ఈవో గదికి తాళం వేసుకొని పోయాడు. ఆ గదిలో ఏ రికార్డులు ఉన్నాయో..ఏ రికార్డులు లేవో కూడా అధికారులకు తెలియని పరిస్థితి. ఈ పరిస్థితికి అధికారులు కూడా చేతులతో తాళం కొట్టినట్లు మిన్నకుండిపోయారు.

డిసెంబరులో ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న రాయలచెరువు పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్ ఆ గదిని తెరవకూడదనే నిబంధన ఉండటంతో ఆరు నెలల పాటు రికార్డులు లేని అ(వ్య)వస్థలు చవి చూడాల్సి వచ్చింది. మండల స్థాయి ధికారుల సమక్షంలో పంచనామా చేసి తాళం తీయాలనే నిబంధన ఉండటంతో దాదాపు ఆరు నెలలుగా తాళం పంచాయితీ కొనసాగింది. ఏప్రెల్ 17న పంచాయతీ సిబ్బంది నిబంధనలను తుంగలో తొక్కి తాళం తీసినందుకు డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఆగ్రహం వ్యక్తం చేసి తిరిగి తాళం వేయించారు. ఆరు నెలల పాటు తలుపులు తెరచుకోని చంద్రముఖి గదిని తలపించిన ఈఓ గదిని శనివారం ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, ఇన్‌చార్జి ఈవో అరుణ్ కుమార్‌లు వీడియో చిత్రీకరించి తెరిచారు. ఈవో గదికి లక్ష్మేంద్ర తాళం వేసి వెళితే ఆరు నెలల పాటు అధికారులు కూడా ఈ పరిస్థితికి తాళం కొట్టడం పైనా, శనివారం చేసిన పనే ఎప్పుడో చేసి ఉండవచ్చు కదా అనే అంశంపైనా చర్చ నడుస్తుండటం గమనార్హం. మేజరు పంచాయతీకి ఇలాంటి దుస్థితి తీసుకొచ్చి పారిపోయిన ఉద్యోగిపై ఉన్నతాధికారులు ఎందుకు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారో వారికే తెలియాలి.

# స్వచ్ఛ రాయదుర్గం లక్ష్యంగా పని చేయాలి

## రాయదుర్గం మున్సిపాలిటీలో ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

రాయదుర్గం మే 16 ప్రభాతవార్త

స్వచ్ఛ రాయదుర్గం లక్ష్యంగా ప్రతి అధికారి పని చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు శనివారం రాయదుర్గం పట్టణం వచ్చిన సందర్భంగా మున్సిపాలిటీలో చేపట్టిన ఒకరోజు ఇంటెన్సీ శానిటేషన్ డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీలలో ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించడం జరిగిందని, ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది పారిశుధ్య పనులు చేస్తుంటారని, కానీ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 24 గంటల సమయంలో ఎక్కడైతే మనకు కనిపించే కుప్పలు ఉన్నాయో అవన్నీ ఒకరోజు ఇంటెన్సివ్‌గా చెత్త తీయాలనే ఉద్దేశంతో శానిటేషన్ డ్రైవ్ చేయటం జరిగిందన్నారు. రాయదుర్గంలో పలు చోట్ల ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ని తనిఖీ చేశామన్నారు. రాయదుర్గంలో సుమారు లక్ష టన్నుల దాకా బయోరెమిడియేషన్ జరుగుతున్నాయని, దానిలో 25,000 టన్నులు ఇప్పటికి కాగా, ఇంకా 75,000 టన్నుల దాకా చేయాల్సినవి ఉన్నాయని, వచ్చే ఒకటీ రెండు నెలల్లో బయోరెమిడియేషన్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. చాలా చోట్ల ప్రజలు తమ ఇంటిని శుభ్రంగా ఉంచుకునే దిశలో ఏవైతే షాపుల నుంచి తీసుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు తదితర రకరకాల ఐటమ్స్ కావచ్చు వాటిని సైడ్ డ్రైన్స్‌లో పారేయడం జరుగుతోందని, ప్రజలు కూడా కొంతవరకు మున్సిపల్ సిబ్బందికి సహకారం అందిస్తే స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా స్వచ్ఛ రాయదుర్గం సాకారం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, ఇందుకు ప్రజల సహకారం అందించాలని కోరారు. చాలా చోట్ల వేకెంట్ ల్యాండ్ (ఖాళీ స్థలాలు)లో చెత్తకుప్పలు కనిపిస్తున్నాయని, ఖాళీ స్థలాలలో ఎక్కడ కూడా చెత్తకుప్పలు పెట్టుకోవడానికి వీల్లేదని, అలాచేస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకొని, వాళ్ళ మీద పెనాల్టీలు వేయడానికి కూడా చట్ట ప్రకారం అవకాశం ఉందన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు కనిపిస్తే అలాంటి వారికి నోటీస్‌లు పంపాలని మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆ స్థలం యజమాని బాధ్యత అని, వారు ఆ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కమర్షియల్ షాపుల దగ్గర ఒక వేస్ట్ బిన్ ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. కమర్షియల్ వీధుల్లో అయితే రెగ్యులర్‌గా ఆ వేస్ట్ బిన్స్‌ని తొలగించేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకోవాలని, కమర్షియల్ షాపుల వారు చెత్త లేకుండా ఉండేలా చూసుకోవాలని వాళ్లకి తెలియజేసేలా ఐ.ఈ.సి క్యాంపెయిన్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఎవరైనా పాటించని పరిస్థితిలో ఖచ్చితంగా పీనల్ ప్రొవిజన్ చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు

## - సైబర్ మోసాలు, గంజాయి అనర్థాలు, మహిళా రక్షణ చట్టాలు, తదితర అంశాలపై అవగాహన

అనంతపురం, మే 16 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు సైబర్ మోసాలు, గంజాయి అనర్థాలు, మహిళా రక్షణ చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల భద్రతలో భాగంగా శక్తియాప్ , స్త్రీరక్ష పోర్టలు సేవలు మరియు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కట్టడి వంటి విషయాలపై వివరణాత్మకంగా చర్చించారు. ప్రజలు అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాల నుండి రక్షణ చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100/112 లేదా సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.